రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త



# పోలింగ్ ప్రక్రియను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలి

## -జిల్లా ఎన్నికల అధికారి నారాయణరెడ్డి



పోలింగ్ సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతున్న జిల్లా ఎన్నికల అధికారి సి.నారాయణరెడ్డి

**వికారాబాద్,నవంబర్ 29, ప్రభాతవార్త:**

పోలింగ్ ప్రక్రియ ు ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి పోలింగ్ అధికారులకు సూచించారు. బుధవారం వికారాబాద్ పట్టణంలోని మెరీనాట్ స్కూల్లో ఏర్పాటుచేసిన ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా పోలింగ్ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ, పోలింగ్ విధులను నిర్వహించే అధికారులందరూ సమిష్టిగా పనిచేసే పోలింగ్‌ను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. పోలింగ్ సామాగ్రిని తీసుకెళ్లిన వెంటనే తమ పోలింగ్ కేంద్రాల్లో అన్ని సౌకర్యాలను సమకూర్చుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఏవైనా సమస్యలు ఉంటే నోడల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవాలని ఆయన తెలిపారు. పోలింగ్ రోజున సిబ్బంది ఉదయం 5 గంటలకు పోలింగ్ కేంద్రాల్లో ఉండాలని తెలిపారు. ఉదయం 5.30 గంటలకు మాక్ పోలింగ్ కచ్చితంగా నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. మాక్ పోలింగ్ అనంతరం సిఆర్సి చేసి, వి ప్యాట్‌ల నుండి స్లిప్పులను తొలగించి మాక్ పోలింగ్ సర్టిఫికేటు ఇవ్వాలని కలెక్టర్ తెలిపారు. ఉదయం 7 గంటలకు తప్పనిసరిగా పోలింగ్‌ను మొదలు పెట్టాలని కలెక్టర్ తెలిపారు. పోలింగ్ క్రమంలో రెండు గంటలకు ఒకసారి చొప్పున ఖచ్చితమైన రిపోర్టును ఇవ్వాలని అధికారులకు సూచించారు. ఎటువంటి తప్పిదాలు జరగకుండా ఏమైనా సమస్యలు ఉంటే సెక్టోరల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవాలని కలెక్టర్ సూచించారు. రీపోలింగ్‌కు ఆస్కారం లేకుండా సమ న్వయంతో విధులు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. పోలింగ్ ప్రక్రియలు ఏవైనా సందేహాలు ఉంటే ఎన్నికల కమిషన్ ఇచ్చిన హ్యాండ్ బుక్ ను చదువుకుంటూ పనిచేయాలన్నారు. ఎన్నికల విధుల్లో పా ల్గొంటున్న వివిధ శాఖలు అప్రమత్తంతో విధులు నిర్వర్తించాలని కలెక్టర్ తెలిపారు. పోలింగ్ సామాగ్రి పంపిణీ ప్రక్రియను సాధారణ ఎన్నికల పరిశీలకులు సుధాకర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ రిటర్నింగ్ అధికారి రాహుల్‌శర్మ, ట్రైనీ కలెక్టర్ అమిత్ నారాయణ, స్వీప్ నోడల్ అధికారి మల్లేశం, పంచాయతీరాజ్ ఇఇ ఉమేష్, జెడ్పి డిప్యూటీ సీఈవో సుభాషిణి, అసిస్టెంట్ రిటర్నింగ్ అది. కారి లక్ష్మీనారాయణ, ఎంపీడీవో సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.



పోలింగ్ విధులకు వెళ్ళేందుకు వచ్చిన పోలింగ్ సిబ్బంది

# ఓటుకు పచ్చనోటు

## -పట్టణాల నుండి వస్తున్న వారికి రూ 2వేలు -అధికార పార్టీ ఓటుకు రూ.1500

## -కులసంఘాలకు వేరు

**బషీరాబాద్ నవంబరు29,ప్రభాతవార్త :** ఎన్నికల ప్రచారం ముగియాటంతో మండల నాయకులు బుధవారం ఉదయం మండల పరిధిలోని పలు గ్రామాలల్లో గడప గడప తిరిగి ఓటుకు నోటు అందించారు.గ్రామాలల్లో ఉంటున్న ఓటర్లకు అధికార పార్టీ రూ.1500లను ,పట్టణల నుండి వస్తున్న ఓటర్లకు రూ.2వేలను ఇచ్చినట్టు సమాచారం

**ఈ గ్రామాలల్లో క్రాస్ ఓటింగ్ :** అధికార పార్టీపై అసంతృపినత వల్ల ఈ గ్రామాలల్లో క్రాస్ ఓటింగ్ జరగబోతుందని ఆ గ్రామాల ప్రజల మాటల్లో తెలుస్తుంది.మండల పరిధిలోని పర్వాత్ పల్లి,రెడ్డి ఘనపూరు,మల్కానిగిరి,జీవన్గితో పాటు మరికొన్ని గ్రామాలల్లో ప్రజలు అసంతృప్తి వల్ల క్రాస్ ఓటింగ్ జరగనున్నట్లు విశ్వసనియ సమాచారం.

# నేడు జరిగే ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి

-మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా వ్యాప్తంగా ఐదు నియోజకవర్గాల్లో 2,439పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు

-జిల్లాలో వాప్తంగా 28,19,067మంది ఓటర్లు

-జిల్లాలోని 5 నియోజకవర్గాల్లో పోటీలో ఉన్న 126 మంది అభ్యర్థులు

-ఏర్పాట్లు పూర్తి చేసిన జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ గౌతమ్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి నవంబరు 29, ప్రభాతవార్త**

మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా వ్యాప్తంగ గురువారం (30న) జరిగే ఎన్నికల నిర్వాహణ కోసం జిల్లా అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. జిల్లా వ్యాప్తంగ 2,439పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. జిల్లా వ్యాప్తంగ ఐదు అసెంబ్లీ (మేడ్చల్, మల్కాజ్‌గిరి, కుత్బుల్లాపూర్, కూకట్‌పల్లి, ఉప్పల్) నియోజకవర్గాల్లో మొత్తం 28, 19,067మంది ఓటర్లు ఉన్నారు. ఈ ఎన్నికల్లో మేడ్చల్ నియోజకవర్గం నుంచి 22మంది అభ్యర్థులు ఎన్నికల్లో పోటీ చేస్తున్నారు. మేడ్చల్ బిజెపి అభ్యర్థిగా ఏనుగు సుదర్శన్‌రెడ్డి(బిజెపి), కాంగ్రెస్ అభ్యర్థిగా తోటకూర వజ్రేశ్‌యాదవ్(కాంగ్రెస్), చామకూర మల్లారెడ్డి (బిఆర్ఎస్),మల్లెపోగు విజయరాజు(బిఎస్‌పి), చింతల అంకాలమ్మ (భరోసా పార్టీ), జాకట శ్రీనివాస్(రాష్ట్ర సమన్యప్రజాపార్టీ), ఎంఎల్ ఎదాసన్న (తెలంగాణ రాజ్యసమితి), బోయిని దుర్గప్రసాద్ యాదవ్(శ్రమజీవిపార్టీ), మార్టిన్ ముడి (మార్కిస్ట్ కమ్యూనిస్టుపార్టీ ఆఫ్ఇండియా), డాక్టర్ మమ్మద్ ముస్లీఉద్దీన్ (దేశ్ జనహిత్‌పార్టీ), ఆర్.రాజ్ కమల్‌మహారాజ్(ధర్మసమాజ్ పార్టీ), ఒరుగంటి వెంకటేశ్వర్లు (భారత చైతన్యయువజన పార్టీ), ఎస్.అనిల్‌కుమార్ (స్వతంత్ర), కంటె సాయన్న (స్వతంత్ర), కె.పెంటాచారి (స్వతంత్ర), గడ్డం శ్యామ్ ప్రసాద్ (స్వతంత్ర), నీతష్ చారి మాసోజి(స్వతంత్ర), మిట్ట నర్సయ్య గౌడ్ (స్వతంత్ర), రామచర్ల శ్రీకాంత్ (స్వతంత్ర), సదానందం గడ్డం (స్వతంత్ర), షామైక్ సారిల్ల (స్వతంత్ర), హమీద్ ఉల్ హక్ చౌదరి (స్వతంత్ర) అభ్యర్థులు మేడ్చల్ నుంచి పోటీలో ఉన్నారు. జిల్లాలోని ఐదు అసెంబ్లీ నియోజకవర్గంలకు సంబంధించి పోటీలో ఉన్న అభ్యర్థుల వివరాలు ఇలా ఉన్నాయి. మేడ్చల్‌లో 22మంది అభ్యర్థులు, మల్కాజ్‌గిరిలో 33మంది అభ్యర్థులు, కుత్బుల్లాపూర్‌లో 15మంది అభ్యర్థులు, కూకట్‌పల్లిలో 24మంది అభ్యర్థులు, ఉప్పల్‌లో 32 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. మేడ్చల్‌లో 580పోలింగ్ కేంద్రాలు ఉండగ, 6,37,838మంది ఓటర్లు ఉన్నారు. మల్కాజ్‌గిరిలో 411పోలింగ్ కేంద్రాలు ఉండగ, ఓటర్లు 4,88,984మంది ఓటర్లు ఉన్నారు. కుత్బుల్లాపూర్‌లో 582పోలింగ్ కేంద్రాలు ఉండగ, 6,99,042మంది ఓటర్లు ఉన్నారు. కూకట్‌పల్లిలో 417పోలింగ్ కేంద్రాలు ఉండగ, ఓటర్లు 4,63,807మంది ఓటర్లు ఉన్నారు. ఉప్పల్‌లో 407 పోలింగ్ కేంద్రాలు ఉండగ, ఓటర్లు 5,29, 396మంది ఓటర్లు ఉన్నారు. ఆయా నియోజకవర్గాల్లో ఓటర్ల సంఖ్య పెరగటంతో తరువాత 42 పోలింగ్ కేంద్రాలు కొత్తగ జిల్లాలో పెంచటం జరిగింది. మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా వ్యాప్తంగ ఈ ఐదు నియోజకవర్గాలకు సంబంధించి ఓటర్లు మొత్తం 28, 19,067మంది ఓటర్లు ఉన్నారు. జిల్లా వ్యాప్తంగ ఐదు అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి ఐదు రిటర్నింగ్ అధికారి కార్యాలయాలు, ఈవిఎం,వివిప్యాట్ల ఏర్పాటు కోసం స్ట్రాంగ్‌రూమ్‌లు, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు, రిసీవింగ్ కేంద్రాలు ఐదు చోట్ల ఏర్పాట్లు చేయటం జరిగింది. ఈ నెల 30వ తేదీన ఎన్నికలు,పోలింగ్ జరగనుంది. డిసెంబరు 3వ తేదీన ఓట్ల లెక్కింపు జరుగనున్నందున జిల్లా వ్యాప్తంగ ఐదు అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి ఓట్ల లెక్కింపు కీసర మండలంలోని హోలీమేరి కళాశాలలో కౌంటింగ్ కేంద్రాలకు సంబంధించి కూడ ఏర్పాట్లు చేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగ ఎన్నికలు ప్రశాంతంగ జరగటానికి, పర్యవేక్షణకు 16మంది నోడల్ అధికారులతో పర్యవేక్షణ కమిటీలు, ఎన్నికల ప్రవర్తన నియమావళిని అమలు చేయటానికి టీమ్‌లను కూడ ఏర్పాటు చేశారు. జిల్లా వ్యాప్తంగ పలు చోట్ల తనిఖీ కేంద్రాలు చెక్‌పోస్టులను కూడ ఏర్పాటు చేశారు. జిల్లా వ్యాప్తంగ నగదు, మద్యం అక్రమంగ తరలించకుండ ముందస్తుగ చెక్‌పోస్టులు, గట్టి నిఘా కేంద్రాలు ఏర్పాటు చేసి వాహనాలను తనిఖీలు చేస్తున్నట్లు, సంబంధిత అధికారులు విధులు నిర్వహిస్తున్నారు. ఈ ఎన్నికలకు సంబంధించి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ అన్ని ఏర్పాట్లు సిద్దం చేశారు.




మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలోని ఐదు నియోజకవర్గంలకు సంబంధించి ముఖ చిత్రం దృశ్యం

# పకడ్బందీగా ఏర్పాట్లు

-జిల్లా వ్యాప్తంగా 144సెక్షన్ అమలు

-జిల్లాలోని ఐదు నియోజకవర్గాల్లో 135 ప్రాంతాల్లో 495సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలుగా గుర్తింపు

-ఎన్నికల నిర్వహణకు 12వేల మంది పోలింగ్ సిబ్బంది,

-3 వేలమందితో పోలీసు బందోబస్తు : కలెక్టర్ గౌతమ్




.మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో విలేకరులతో మాట్లాడుతున్న జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ గౌతమ్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి నవంబరు 29, ప్రభాతవార్త**

మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా వ్యాప్తంగ ఎన్నికలు గురువారం ప్రశాంతంగ జరగటానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మేడ్చల్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ పేర్కొన్నారు. బుధవారం ఉదయం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశమందిరంలో జిల్లాలో ఎన్నికల నిర్వాహణపై జిల్లా విలేకరుల సమావేశంను కలెక్టర్ గౌతమ్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగ కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగ ఐదు అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి పోలింగ్ కోసం అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగ 1070మంది ఇంటి వద్ద ఓటును వినియోగించుకోవటానికి దివ్యాంగులు, వయోవృద్దులు ధరఖాస్తులు చేసుకున్నారని, ఇంటి వద్దనే 1007మంది తమ ఓటు హక్కును బ్యాలెట్ పేపర్ ద్వారా వినియోగించుకోవటం జరిగిందన్నారు. అదే విధంగ పోస్టల్ బ్యాలెట్ ఓట్లను 7,628మంది ఫెసిలిటి సెంటర్లలో జిల్లాలో ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నట్లు తెలిపారు. 732మంది ఆర్మీకి సంబంధించి ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ కోసం ధరఖాస్తులు చేసుకున్నారని, పోస్టు ద్వారా పోస్టల్ బ్యాలెట్ ఓట్సు 3వతేదీలోపు కౌంటింగ్ సమయం వరకు అందనున్నట్లు తెలిపారు. 30వ తేదీన గురువారం ఉదయం 7గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు పోలింగ్ జరుగుతుందన్నారు. ముందుగ ఉదయం 5.30గంటలకు మాక్‌పోలింగ్ జరుగుతుందని, ఆ తరువాత 7గంటల నుంచి పోలింగ్ ప్రారంభం అవుతుందన్నారు. ఓటర్లు అందరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. జిల్లాలో 2,439పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద 100మీటర్ల దూరం వరకు 144సెక్షన్ అమలులో ఉంటుందని, ఎన్నికల నిబంధనల పాటించాలని ఓటర్లను ప్రలోభాలకు గురిచేయకుండ ఓటర్లు సజావుగ ఓటు వినియోగించుకోవటానికి ఏర్పాట్లు చేయటం జరుగుతుందన్నారు. సుమారు 12వేల మందికి పైగా పోలింగ్ అధికారులు, సిబ్బంది విధులు నిర్వహించనున్నారు. కొంత మంది రిజర్వులో కూడ ఉండటం జరుగుతుందన్నారు. సుమారు 3వేల మంది పోలీసు బందోబస్తు విధులు నిర్వహించటం జరుగుతుందన్నారు. జిల్లా వ్యాప్తంగ ఓటర్లు 28,19,067 మంది ఓటర్లు ఉన్నారు. జిల్లాలో 495 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు 135ప్రాంతాల్లో ఉన్నట్లు గుర్తించినట్లు వీటిలో వెబ్‌కాస్టింగ్, గట్టి పోలీస్ భద్రత ఏర్పాట్లు చేయటం జరిగిందన్నారు. 575 ప్రాంతాల్లోని పోలింగ్ కేంద్రాలకు సంబంధించి వెబ్‌కాస్టింగ్ సిసి కెమెరాలు ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. పోలింగ్ సరళి కోసం 100శాతం వెబ్‌కాస్టింగ్ ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. ఈవిఎంలు కూడ అదనంగ 25శాతం అందుబాటులో రిజర్వులో ఉండేలా చర్యలు తీసుకోవటం జరిగిందన్నారు. ప్రతి రిటర్నింగ్ అధికారి ఏరియాలో 10శాతం ఈవిఎంలు అదనంగ ఉండేలా తగు చర్యలు తీసుకున్నామన్నారు. 205సెక్టార్లు 820వాహనాలను ఎన్నికల నిర్వాహణకు ఏర్పాటు చేశామన్నారు. ఎలాంటి ఇబ్బందులు ఉన్నా వెంటనే స్పందించటం జరుగుతుందని సెక్టార్ ఆఫీసర్లు రూట్‌లో సిద్దంగ ఉంటారని అన్నారు. పోలింగ్ చివరలో సాయంత్రం 5గంటల వరకు గేట్ లోపల ఉన్న వారికి మాత్రమే ఓటు హక్కును వినియోగించుకోవటానికి క్యూలో ఉన్న వారికి టోకెన్‌లు కూడ ఇవ్వటం జరుగుతుందని వారికి మాత్రమే అవకాశం ఉంటుందని, 5గంటల తరువాత వచ్చిన వారికి ఓటు వేయటానికి అవకాశం ఉండదని కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లా వ్యాప్తంగ 3లక్షల70వేల మందికి ఎపిక్ కార్డుల పంపిణీ కూడ జరిగిందన్నారు. సి.విజిల్ యాప్ ద్వారా 287ఫిర్యాదులు అందగ 209కేసులు స్పందించి పోస్టర్స్ వంటివి తొలగించటం జరిగిందన్నారు. పోలింగ్ పూర్తి తరువాత ఈవిఎంలను వాహనాల్లో డిస్ట్రిబ్యూషన్ రిసీవ్ సెంటర్లకు తరలించటం జరుగుతుందని, అక్కడి నుంచి రాత్రికి ఈవిఎంలను అన్ని నియోజకవర్గాలకు సంబంధించి కీసరలోని హోలీమేరి కౌంటింగ్ కేంద్రాలకు కాన్వాయ్ ద్వార వాహనాల్లో జిపిఎ ట్యాగ్ చేసి రూట్‌లో ఈవిఎంలను తరలించి స్ట్రాంగ్ రూమ్‌ల్లో భద్రపర్చటం జరుగుతుందన్నారు. పోటీ చేసిన అభ్యర్థుల వారి ప్రతినిధుల సమక్షంలో సీల్ వేసి భద్రపర్చటం జరుగుతుందని వెబ్‌కాస్టింగ్ సిసి కెమెరాల మధ్య భద్రత ఉంటుందన్నారు. డిసెంబరు 3వ తేదీన ఓట్ల లెక్కింపు కీసరలోని హోలీమేరి కళాశాలలో 5నియోజకవర్గాలకు సంబంధించి కౌంటింగ్ సెంటర్లు వేరువేరుగ ఏర్పాటు చేయటం జరిగిందని ఓట్ల లెక్కింపు కోసం అన్ని ఏర్పాట్లు చేయటం జరుగుతుందని కలెక్టర్ గౌతమ్ వివరించారు.

# అసెంబ్లీ ఎన్నికలకు సొంత గ్రామాలకు వలస ఓటర్లు

## -బస్సుల కోసం నిరీక్షణ..రద్దీగా మారిన హైవే

## -హాస్టళ్లలో విద్యార్థులు ఖాళీ..ఓటుకు పయనం



ఓటు వేయడానికి సొంతగ్రామాలకు వెళ్లేందుకు ఘట్‌కేసర్ బైపాస్ రహదారిలో బస్సుల కోసం నిరీక్షిస్తున్న ప్రజలు

**ఘట్‌కేసర్, నవంబర్ 29, ప్రభాతవార్త:**

అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఓటు వేయడానికి జనాలు సొంత ఊళ్లకు బయలు దేరారు. గురువారం రాష్ట్ర శాసనసభకు ఎన్నికలు జరుగనుండటంతో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు సొంత గ్రామాల బాటపట్టారు. ఈసందర్భంగా ఘట్‌కేసర్ రైల్వేస్టేషన్, బస్‌స్టాండ్‌తో పాటు బైపాస్ రహదారిపై జనాల రద్దీ నెలకొంది. ఐదేళ్లకు ఒకసారి ఎన్నికలలో భాగంగా ఓటర్లు తమ ఓటును వేయడానికి సిద్ధం అవుతున్నారు. హైదరాబాద్‌తో పాటు వివిధ ప్రాంతాలకు వలస వచ్చి జీవనం సాగిస్తున్న చాలా మంది ఓటర్లు తమ సొంత ఊర్లకు వెళ్తున్నారు. యాదాద్రిభువనగిరి, భువనగిరి, మోత్కూర్, జనగాం, ఆలేరు, వరంగల్, మహబూబాబాద్, కొత్తగూడెం, ఖమ్మం ప్రాంతాలకు చెందిన కార్మికులు, విద్యార్థులు, ఉద్యోగులు ఘట్‌కేసర్ పరిసరాల్లో ఉంటున్నారు. ఓటర్లు కుటుంబ సమేతంగా ఊర్లకు తరలివెళ్తుండటంతో బస్సులు కిటకిటలాడుతున్నాయి. ప్రయాణికుల అవసరాలకు సరిపడా బస్సులు అందుబాటులో లేకపోవడంతో రద్దీతో ఇబ్బందులు పడుతున్నారు. ఎన్నికల నేపథ్యంలో పాఠశాలలకు, కార్యాలయాలకు సెలవులు ఉండగా ఆయా జిల్లాలలోని గ్రామాల నాయకుల నుంచి పోన్లు చేసి ఓటు వేయడానికి రావాలని ఒత్తిడి రావడంతో ఘట్‌కేసర్ నుంచి బయలుదేరారు. పాఠశాల, కళాశాలలలో పని చేస్తున్న అధ్యాపకులు,ఉపాధ్యాయులు, హస్టళ్లలో ఉండి చదువుకుంటున్న విద్యార్థిని, విద్యార్థులు ఓట్లు వేయడానికి ఇళ్లకు వెళ్లారు. నిత్యం విద్యార్థులు, యువతతో కనిపించే హోటళ్లు, బేకరీలు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు ఇప్పుడు ఖాళీగా ఉంటున్నాయి.

# రూ 2 లక్షల నగదు పట్టివేత

## -దొరికిన నగదు ఎవరివనేది తేల్చని అధికారులు

**బంట్వారం,నవంబరు 29 (ప్రభాతవార్త) :**

ఎన్నికల సమయంలో డబ్బులు, మద్యం అరికట్టడంలో అధికారులు ఎంతటి పకడ్బందీ చర్యలు చేపట్టిన, ఏదో ఒక రూపంలో డబ్బులు, మద్యం ఏరులై పారుతుంది. అయినా సాధారణ ఎన్నికలు రెండు రోజుల్లో ఉండంగా మండలంలో 2 లక్షల రూపాయల నగదును కొంతమంది యువకులు పట్టి పోలీసులకు అప్పచెప్పిన సంఘటన మంగళవారం రాత్రి చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించిన వీడియో ఒకటి సామాజిక మాధ్యమాల్లో చెక్కర్లు కొడుతుంది. ఈ విషయంపై స్థానిక ఎస్ఐ ఆనంద్ కుమార్‌ను వివరణ కోరగా.. మంగళవారం రాత్రి అధికార పార్టీకి చెందిన నాయకుడు తన కారులో వస్తుండగా, కొంతమంది యువకులు సలబత్తపూర్ సమీపంలో కారు ను అడ్డగించి, డబ్బులు పంచుతున్నారంటూ ఎన్నికల అధికారులకు, పోలీసులకు సమాచారం ఇచ్చానట్లు చెప్పారు. పోలీసులు ఎన్నికల అధికారులు పరిశీలించి చూడగా 2 లక్షల రూపాయల నగదు లభించినట్టు ఎస్ఐ చెప్పారు. అయితే ఈ డబ్బులు ఎవరివనేది తెలియడం లేదన్నారు. డబ్బులు ఉన్నాయని సమాచారం ఇచ్చిన యువకులు అధికార పార్టీకి చెందిన వారివని చెపుతుండగా, అధికార పార్టీ నాయకులు మాత్రం తమ డబ్బులు కావంటూ చెపుతున్నట్లు ఎస్ఐ తెలియజేశారు. అయితే ఇరువురి వాదనలతో విషయం పూర్తిగా పరిశీలించి నిర్ధారణ చేయాల్సి ఉంది. విచారణ నిమిత్యం తాసిల్దార్ కు అప్పగించినట్లు ఆయన చెప్పారు.

### నాకు ఫోన్ చేసి చెప్పారు : ప్రవీన్ కుమార్ తహసీల్దార్

మంగళవారం రాత్రి పట్టుకున్న నగదు విషయం నాకు పూర్తిగా తెలియదు. అయితె, ఎస్ఐ అనంద్‌కుమార్ మాత్రం ఫోన్ చేసి చెప్పారు. పట్టుకున్న నగదు ఎస్ఐ కస్టడీలోనె ఉన్నాయి. ఇప్పుడు ఎన్నికల విదుల్లో నిమగ్నమైనాము. ఎన్నికల అనంతరం విచారణ చేస్తాం.

# నేడే పోలింగ్...ఏర్పాట్లు పూర్తి

- పోలింగ్ కేంద్రాలకు ఎన్నికల సామాగ్రి తరలింపు
- ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాల్లో వసతుల లేమి
- ఓటు హక్కును వినియోగించుకోండి : జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ భారతి హోలికేరి
- పోలింగ్‌కు భారీ బందోబస్తు ఏర్పాటు : సిపి డి.ఎస్ చౌహాన్

**ఇబ్రహీంపట్నం, నవంబర్ 29, ప్రభాతవార్త:**

అసెంబ్లీ ఎన్నికల్లో ఏ పార్టీ భవితవ్యం తేల్చేందుకు తెలంగాణ ఓటర్లు సిద్దమయ్యారు. అసెంబ్లీ ఎన్నికలకు గాను గురువారం నిర్వహించే పోలింగ్‌కు అధికారులు విస్తృత స్థాయి ఏర్పాట్లు చేస్తున్నారు.బుదవారం ఇబ్రహీంపట్నం మండలం మంగల్‌పల్లి గ్రామ పరిధిలోని సివిఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో ఇబ్రహీంపట్నం, మహేశ్వరం నియోజకవర్గాలకు సంబంధించి పోలింగ్ మెటేరియల్ పంపిణీ చేసారు.ఈ పంపిణీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ భారతీ హోలికేరి, రాచకొండ సిపి డిఎస్ చౌహాన్ పరిశీలించారు.

### ఎన్నిక సామాగ్రీ పంపిణీ కేంద్రాల్లో వసతుల లేమి...

ఇబ్రహీంపట్నం మండలం మంగల్‌పల్లి గ్రామ పరిధిలోని సివిఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో ఇబ్రహీంపట్నం, మహేశ్వరం నియోజకవర్గాలకు సంబంధించి పోలింగ్ మెటేరియల్ పంపిణీ కేంద్రాన్ని ఏర్పాటు చేసారు.ఈ కేంద్రం వద్ద కనిస వసతుల ఏర్పాట్లు ఎన్నికల అధికారులు మరిచారు.ఎన్నికల విధులు నిర్వహిచడానికి సుమారు 1500కి పైగా సిబ్బంది ఈ పంపిణీ కేంద్రానికి వచ్చారు.ఈ సిబ్బంది అందరికి మూడు మరుగు దోడ్లు మాత్రమే ఏర్పాటు చేసారు.అందులో రెండు పురుషలకు, ఒకటి మహిళలకు కేటాయించారు.ముఖ్యంగా మహిళా సిబ్బంది మాత్రం తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు.ఎన్నికల అధికారులపట్ల సిబ్బంది తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసారు.

### సోమసిల్లిన ఎన్నికల ఉద్యోగి...

ఇబ్రహీంపట్నం ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రంలో ఓ ఉద్యోగి సోమసిల్లి పడిపోయాడు. ఆ ఉద్యోగిని వెంటనే 108 అంబులెన్స్‌లో ప్రథమ చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు. వివరాలు ఇలా ఉన్నాయి...సరూర్ నగర్ మండల ప్రాథమిక ఉన్నత పాఠశాలకు చెందిన ఉపాధ్యాయుడు వెంకటేష్ రెండు రోజులుగా తీవ్ర జ్వరంతో ఇబ్బందులు పడుతున్నాడు. అధికారులు అతనికి ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో ఎన్నికల డ్యూటిని వేసారు. అప్పటికే అతను తనకు జ్వరంతో ఇబ్బంది పడుతున్నానని ఎన్నికల అధికారుల దృష్టికి తీసుకపోయాడు. కొద్ది సేపు వేచి ఉండు మరొకరికి విధులు కేటాయించి పంపిస్థామని చెప్పారు. ఈ క్రమంలో ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రంలోనే ఆ ఉద్యోగి సోమసిల్లి పడిపోయాడు. దీంతో తోటి సిబ్బంది వెంటనే 108 వాహనంలో వైద్యపరిక్షలు నిర్వహించి.. వనస్థలిపూరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.



ఎన్నికల సామాగ్రిని పోలింగ్ కేంద్రాలకు తరలిస్తున్న సిబ్బంది

### ఓటు హక్కును వినియోగించుకొండి... - జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ భారతి హోలికేరి

ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అనేది వజ్రాయిదంలాంటిదని, భారత రాజ్యంగం కల్పించిన ఓటు హక్కును ప్రతిఒక్కరు వినియోగించుకోవాలని రంగారెడ్డి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ భారతి హోలికేరి ప్రజలకు సూచించారు. ఇబ్రహీంపట్నం మండలం మంగల్‌పల్లి గ్రామ పరిధిలోని సివిఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో ఇబ్రహీంపట్నం, మహేశ్వరం నియోజకవర్గాలకు సంబంధించి పోలింగ్ మెటేరియల్ పంపిణీ కేంద్రాన్ని అమే సందర్శించి ఎన్నికల సిబ్బందికి పలు సూచనలు చేసారు.ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ...జిల్లాలోని ఎనిమిది నియోజకవర్గాల్లో మొత్తం 3453 పోలింగ్ కేంద్రాలు ఉండగా..15,212 మందిని పోలింగ్ విధుల కోసం నియమించినట్లు వివరించారు. 1500లకు మించి ఉన్న ఓటర్లకు అధనంగా 84 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు.జిల్లాలో 1541 సమస్యాత్మకమైన పోలింగ్ కేంద్రాలుగా గుర్తించామని ఆయా కేంద్రాల్లో వంద శాతం వెబ్ కాస్టింగ్ చేయనున్నామన్నారు. మిగిలిన పోలింగ్ కేంద్రాల్లో 60 శాతం వెబ్ కాస్టింగ్ చేయనున్నట్లు చెప్పారు. నూతన విధానం ద్వార పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ శాతం పెరిగిందని..గతంలో 20 నుండి 25 శాతానికి మించి పోలింగ్ అమ్యేది కాదన్నారు. కలెక్టర్ వెంట ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఎన్నిక ల అబ్జార్వర్ ఆర్.ఎస్ నినామా (ఐఏఎస్), ఎన్నికల రిటర్నింగ్ అధికారి అనం తరెడ్డి ఉన్నారు.



ఎన్నికల సామాగ్రీ తరలింపు కేంద్రాన్ని పరిశీలిస్తున్న జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ భారతి హోలీకేరి

### పోలింగ్‌కు భారీ పోలీస్ బందోబస్తు ఎర్పాట్లు... - రాచకొండ సిపి డిఎస్ చౌహాన్

అసెంబ్లీ ఎన్నికల ప్రశాంతంగా జరిగేందుకు భారీ పోలీస్ బందోబస్తు ఎర్పాట్లు చేసామని రాచకొండ సిపి డిఎస్ చౌహాన్ తెలిపారు. బుదవారం ఇబ్రహీంపట్నం మండలం పరిధిలోని ఎన్నికల సామాగ్రీ తరలిపంపు కేంద్రాన్ని సందర్శించి పోలీస్ సిబ్బందికి పలు సూచనలు చేసారు.ఎన్నికల సిబ్బందితో పోలీసులు సమన్వయం చేసుకోవాలన్నారు. పోలింగ్ సమయంలో, పోలీంగ్ అనంతరం స్ట్రాంగ్ రూంకు తరలింపు విషయంలో జాగ్రతగా ఉండాలని..నిర్లక్ష్యాన్ని ప్రదర్శించవద్దని సూచించారు.ఏలాంటి ఘర్షణలు చోటు చేసుకున్న వెంటను ఉన్నత అధికారులకు సమాచారం అందివ్వాలని చెప్పారు.అధనపు బలగాలాను పంపించి పోలింగ్ ప్రశాతం వాతావరణంలో జరిగేలా చూస్తామన్నారు.ఉదయం 6:00గంటలకే మాక్ పోలింగ్ ప్రారంభం కానుందని అప్పటికే పోలీసు సిబ్బంది విధుల్లో ఉండాలని చెప్పారు. ఉదయం 7:00గంటలకు పోలింగ్ ప్రారంభమవుతుందని అందుకు ఓటర్లను క్యూ లైన్లో నిలబెట్టే బాధ్యత కూడ పోలీసులు తీసుకొవాలని సూచించారు. ఆయన వెంట మహేశ్వరం డిసిపి శ్రీనివాస్ తదితరులున్నారు.


తడిసిన ధాన్యం

## వర్షానికి తడిసిన ధాన్యం

**వెల్దుర్తి, నవంబర్ 29 ప్రభాతవార్త:**
మాసాయిపేటమండలంలో మంగళవారం రాత్రి కురిసిన వర్షానికి రోడ్లపై ఆరబెట్టిన ధాన్యం తడిసింది. రైతులు ఆరుగాలం కష్టించి పండించిన పంటను చేతికి అందివచ్చిన సమయంలో రాత్రి కురిసిన వర్షానికి తడిసి ముద్ధవడంతో రైతులు లబోదిబోమంటున్నారు. తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసి ఆదుకోవాలని రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

### శ్రీ గురుపీఠం శిలాన్యాస మహోత్సవానికి తప్పక రండి


ఎంపీ ప్రభాకర్‌రెడ్డికి ఆహ్వాన పత్రిక అందజేస్తున్న వెంకటేశ్వర శర్మ

**శివ్వంపేట, నవంబర్29 ప్రభాతవార్త:** మండలంలోని గూడూరు గ్రామంలోని శ్రీగురుపీఠం చారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపకులు, హైకోర్టు సీనియర్ న్యాయవాది శివకుమార్‌గౌడ్ దంపతుల ఆధ్వర్యంలో నిర్మాణం చేపట్టనున్న జగద్గురు దత్తాత్రేయ మహాస్వామి మందిర నిర్మాణంతో పాటు షిర్డీసాయిబాబా మందిరం నిర్మాణానికి డిసెంబర్ 7న శ్రీవిశ్వంజీ విశ్వ యోగి మహారాజ్ కరకమలములచే అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహింబోయే శిలాన్యాస కార్యక్రమానికి రావాలని కోరుతూ మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డికి బుధవారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను శ్రీగురుపీఠం మేనేజింగ్ ట్రస్టీ, అమ్మవారి ఉపాసకులు శాస్త్రుల వెంకటేశ్వరశర్మ అందజేసి ఆహ్వానించడం జరిగింది. డిసెంబర్ 7న ఉదయం 8.40 నిమిషాలకు దివ్యమైన ముహూర్తంలో అతిరథ మహారథులు పాల్గొననున్న శ్రీగురుపీఠంలో అత్యంత వైభవోపేతంగా జరుగబోయే శిలాన్యాస కార్యక్రమానికి తప్పకుండా రావాలని ఆహ్వానించినట్లు ఫౌండర్ చైర్మన్ శివకుమార్‌గౌడ్ తెలిపారు.

### రామునిబండ ఆలయం హుండీ లెక్కింపు


ఆలయంలో హుండీని లెక్కిస్తున్న దృశ్యం

**జగదేవ్‌పూర్, నవంబర్ 29 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని జంగం రెడ్డిపల్లి గ్రామంలో వెలసిన రామునిబండ శ్రీకోదండరామస్వామి ఆలయంలో హుండీని బుధవారం సర్పంచ్ దుబ్బాక కుమార్ ఆధ్వర్యంలో లెక్కించగా రూ.లక్షా 12,820 ఆదాయం వచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ కుమార్ మాట్లాడుతూ కోదండరాముని ఆలయం 500 సంవత్సరాల క్రితం నిర్మించిందని, ప్రస్తుతం ఆలయ పునర్నిర్మాణం జరుగుతుందన్నారు. ఆలయానికి దాతలు ముందుకు వచ్చి సహకరించాలని కోరారు. ప్రతి సంవత్సరం కార్తీక పౌర్ణమి రోజు ఆలయ ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆలయంలో రెండు రోజుల పాటు జరిగిన ఉత్సవాలకు హాజరైన భక్తులు సమర్పించిన కానుకలను ఆలయ అభివృద్ధికి ఖర్చు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ రవీందర్‌రెడ్డి, ట్రస్టు సభ్యుడు మహేందర్, ప్రశాంత్, కొండయ్య, దేవదనం, లక్ష్మి, బాబు తదితరులు పాల్గొన్నారు.

### పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఎంపిడిఓ


జగదేవ్‌పూర్‌లో పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎంపిడిఓ శ్రీనివాస్‌వర్మ

**జగదేవ్‌పూర్, నవంబర్ 29 (ప్రభాతవార్త):** నేడు(గురువారం) రాష్ట్ర వ్యాప్తంగా అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో జగదేవ్‌పూర్ మండలంలోని పోలింగ్ కేంద్రాలలో మౌలిక వసతుల ఏర్పాట్లను బుధవారం మండల అభివృద్ధి అధికారి శ్రీనివాస్‌వర్మ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 36 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, అన్ని కేంద్రాలలో మౌలిక వసతులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఓటు వేయడానికి వచ్చే ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. వృద్ధులకు, వికలాంగులకు ట్రై సైకిళ్ళు అందుబాటులో ఉంచినట్లు వెల్లడించారు. ఆయనతో పాటు జగదేవ్‌పూర్ ఈఓ హరిప్రసాద్, సిబ్బంది జితేందర్‌రెడ్డి, రాజు తదితరులు ఉన్నారు.

### నేటి ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి

**పాపన్నపేట, నవంబరు 29, ప్రభాతవార్త:**
శాసనసభ ఎన్నికలను పురస్కరించుకుని మండలంలోని ఆయా గ్రామాల్లో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తహసీల్దార్ లక్ష్మణ్ బాబు పేర్కొ న్నారు. మండలంలోని ఆయా గ్రామాల్లో 58 పోలింగ్ కేంద్రాల ను ఏర్పాటు చేసినట్లు , ఆయా పోలింగ్ కేంద్రాలలో 41వేల పైచిలుకు ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోను న్నారన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో ఒక పిఓ, ఏపిలో, ఇద్దరు పోలింగ్ అధికారులు విధి నిర్వాహణలో ఉంటారన్నారు. ఆయా పోలింగ్ కేంద్రాలకుఎన్నికల అధికారులు ఎన్నికల సామాగ్రితో చేరుకున్నారన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా ము గిసేలా పోలీసులు బందోబస్తు నిఘా ఉంటుందన్నారు. ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరు తమ ఓటును సద్వినియోగం చేసుకో వాలని తహసీల్దార్ లక్ష్మణ్‌బాబు పేర్కొన్నారు.

### ఎయిడ్స్ రహిత సమాజం కోసం పాటుపడాలి

**హుస్నాబాద్, నవంబరు 29, ప్రభాతవార్త :** ఎయిడ్స్ రహిత సమాజం కోసం ప్రతిఒక్కరు పాటుపడాలని ఐసిటిఎస్ కౌన్సిలర్ తిరుపతి అన్నారు. బుధవారం రోజున మండలంలోని జిల్లలగడ్డ సాంఘీక,సంక్షేమ గురుకుల పాఠశాలలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని పాఠశాలలో చదివే విద్యార్థులకు ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన కల్పించారు. ఈ వ్యాధి రావడానికి కారణాలు,తీసుకోవాల్సి న జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్,వైస్ ప్రిన్సిపాల్ వాసుదేవ్, హెల్త్ సూపర్‌వైజర్,శ్రీకాంత్‌తో పాటు అధ్యాపక బృందం పాల్గొన్నారు.


విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఐసిటిఎస్ కౌన్సిలర్ తిరుపతి


అంబాజీపేటలో పోలింగ్ కేంద్రానికి చేరిన సిబ్బంది


ఈవిఎం లతో పోలింగ్‌స్టేషన్‌లకు తరలివెళ్తున్న సిబ్బంది


వెల్దుర్తిలోని పోలింగ్ కేంద్రాలకు చేరుకుంటున్న సిబ్బంది


హుస్నాబాద్ పోలింగ్ కేంద్రాలకు తరలుతున్న సిబ్బంది

# అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌కు సర్వం సిద్ధం

**పోలింగ్ కేంద్రాలకు చేరిన సిబ్బంది**
**ఈవిఎంలను తరలించిన అధికారులు**
**గ్రామాల్లో మోహరించిన పోలీసు బలగాలు**

**శివ్వంపేట, నవంబర్ 29 ప్రభాతవార్త:**
మండలంలో నిర్వహిస్తున్న నర్సాపూర్ అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు సంబంధిత శాఖ అధికారులు సర్వం సిద్ధం చేశారు. మండలంలోని 37 గ్రామ పంచాయతీల్లో కలిపి 35,752 మంది ఓటర్లు ఉన్నారు. కాగా 55 పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఎన్నికల పరిశీలకులుగా ఏడుగురు అధికారులను ఎలక్షన్ కమిషన్ నియమించడం జరిగింది. అన్ని పోలింగ్ కేంద్ర పరిసరాల్లో 144 సెక్షన్ అమలులో ఉంటుంది. సమస్యాత్మక గ్రామాలపై పోలీసు శాఖ గట్టి నిఘా వేసింది. అన్ని గ్రామాల్లో పోలీస్ పెట్రోలింగ్ ముమ్మరం చేశారు. పోలింగ్ సిబ్బందితోపాటు ఈవీఎంలు బుధవారం సాయంత్రానికి అన్ని గ్రామాలకు చేరుకున్నాయి. ఈవీఎంలతో పోలింగ్ సిబ్బందికి దగ్గరుండి పోలీస్ యంత్రాంగం గట్టి భద్రత కల్పిస్తుంది. గురువారం ఉదయం 7 గంటల నుండి ప్రారంభమయ్యే పోలింగ్ సాయంత్రం 5 గంటల వరకు కొనసాగనుంది. స్థానిక తహశీల్దార్ శ్రీనివాసచారి మండల రిటర్నింగ్ అధికారిగా విధులు నిర్వహిస్తున్నారు.

**చిన్నశంకరంపేట మండలంలో...**

**చిన్నశంకరంపేట, నవంబర్ 29, ప్రభాతవార్త:**
నేడు జరిగే ఎమ్మెల్యే ఎన్నికలకు అధికారులు సకల ఏర్పాట్లు పూర్తి చేశారు. మండల వ్యాప్తంగా 30372 ఓటర్లు ఉండగా, 15616 పురుషులు, 14756 మహిళలు ఉన్నారని, 40 పోలింగ్ కేంద్రాలను అందుబాటులో ఉంచినట్లు అధికారులు తెలిపారు. ఓటర్లు సకాలంలో పోలింగ్ కేంద్రానికి చేరుకోని ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఒక్కో పోలింగ్ కేంద్రానికి నలుగురు సిబ్బంది, ఒక పర్యవేక్షకుడు అందుబాటులో ఉంటారని వారు తెలిపారు.

**రామాయంపేట ఉమ్మడి మండలంలో...**

**రామాయంపేట, నవంబర్ 29, ప్రభాతవార్త :**
రామాయంపేట ఉమ్మడి మండలంలో శాసనసభ ఎన్నికల ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈనెల 30వ తేదీన జరగనున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల అధికారులు అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈపాటికే ఎన్నికల అధికారులు పోలింగ్ స్టేషన్‌లకు ఈవీఎంలతో తరలివెళ్లారు. రామాయంపేట మండలంలో 32,098 మంది ఓటర్లు ఉన్నారు. ఒక్క రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలో 6194 మంది పురుషులు, 6552 మంది మహిళలు ఉన్నారు. మండలంలో 25 రూరల్ పోలింగ్ కేంద్రాలు, 14 అర్బన్ పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. మండల పరిధిలోని ఝాన్సీ లింగాపూర్, లక్ష్మాపూర్ గ్రామాలను సమస్యాత్మక గ్రామాలుగా అధికారులు గుర్తించారు. అలాగే నిజాంపేట మండలంలో గురువారం జరుగనున్న అసెంబ్లీ ఎన్నికలకు ఎన్నికల అధికారులు అన్ని రవాల ఏర్పాట్లు పూర్తయ్యాయి. నిజాంపేట మండల వ్యాప్తంగా మొత్తం 26వేల పైచిలుకు ఓట్లు ఉన్నాయి. మొత్తం 28 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. నిజాంపేట మండల కేంద్రం, నస్కల్, కల్వకుంట గ్రామాలను సమస్యాత్మక పోలింగ్ స్టేషన్లుగా గుర్తించారు.

**వెల్దుర్తి మండలంలో...**

**వెల్దుర్తి, నవంబర్ 29 ప్రభాతవార్త:**
రాష్ట్ర శాసనసభ ఎన్నికలు గురువారం ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు జరగనున్నాయి. కాగా వెల్దుర్తి మండల వ్యాప్తంగా 33 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని మండల ఎన్నికల అధికారి తులసీరాం తెలిపారు. అలాగే మండల వ్యాప్తంగా 23,941 మంది ఓటర్లు ఉండగా, అందులో పురుషులు 11,635 మంది, మహిళలు 12,303మంది ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. అలాగే మాసాయిపేట మండల వ్యాప్తంగా 8,536 మంది ఓటర్లు ఉండగా, అందులో మహిళలు 4,403 మంది, పురుషులు 4,133 మంది ఓటుహక్కును వినియోగించుకోనున్నారు. ఎన్నికల సిబ్బంది కేంద్రాలకు చేరుకోవడంతో ఎన్నికల సందడి ఏర్పడింది. పోలీసులు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటున్నారు.

**హుస్నాబాద్‌లో...**

**హుస్నాబాద్, నవంబరు 29, ప్రభాతవార్త :**
రాష్ట్రంలోని హుస్నాబాద్ శాసనసభ నియోజకవర్గంలో పోలింగ్‌కు అంత సిద్ధమయింది. హుస్నాబాద్ నియోజకవర్గంలో మొత్తం 304 పోలింగ్‌కేంద్రాలు ఉండగా ఇందులో 132 సమస్యాత్మక కేంద్రాలుగా ఎన్నికల కమిషన్ గుర్తించింది. ఈ కేంద్రాలలో పోలింగ్ ఎలాంటి ఆటంకాలు లేకుండా సాఫీగా నిర్వహించేలా అధికారులు తగిన ఏర్పాట్లు చేశారు. ఇందుకుగాను 109 మంది మైక్రో పరిశీలకులతో పాటు 32 మంది రూట్ ఆఫీసర్లను 1216 మంది పోలింగ్ సిబ్బందిని 210 సర్విస్ టీంలను ఎన్నికల కేటాయించారు. ఈ సందర్భంగా నిర్వహించనున్న ఎన్నికల్లో హుస్నాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలో మొత్తం 2 లక్షల 42,177 మంది ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఈ ఎన్నికల్లో పోలీసులతో సహా మొత్తం 2వేలకు పైగా అధికారులు పాల్గొంటున్నట్లు ఎన్నికల అధికారి బెన్‌సాలోమ్ తెలిపారు. ఈ నేపథ్యంలో ఒక్కో కేంద్రానికి 5 మంది సిబ్బంది చొప్పున పివో, ఎపివో, విపివోలను నియమించామన్నారు. నియోజకవర్గ ప్రజలు ఎలాంటి ప్రలోభాలకు గురి కాకుండా నిర్భయంగా వజ్రాయుదం లాంటి తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని బెన్‌షాలోమ్ సూచించారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాలకు తమ సిబ్బందితో ఈవిఎం పోలింగ్ బాక్సులను సాఫీగా తరలించారు.


శివ్వంపేటకు చేరుకున్న ఈవీఎంలు, పోలింగ్ సిబ్బంది

# పోలింగ్ కేంద్రాలకు తరలిన ఎన్నికల సిబ్బంది,ఈవిఎంలు


మేడ్చల్ జిల్లాలోని అసెంబ్లీ ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌నుంచి పోలింగ్ అధికారులు, సిబ్బంది ఈవిఎంలతో పోలింగ్ కేంద్రాలకు తరలివెళ్తున్న దృశ్యం


పోలింగ్ అధికారులు, సిబ్బంది ఈవిఎంలు, ఎన్నికల సామాగ్రితో వాహనాల్లో పోలింగ్ కేంద్రాలకు వెళ్తున్న దృశ్యం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి నవంబరు 29, ప్రభాతవార్త**
మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలోని ఐదు అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి ఆయా డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల నుంచి ఈవిఎంలు, పోలింగ్ అధికారులు, సిబ్బంది, పోలీసు బందోబస్తు మధ్య పోలింగ్ కేంద్రాలకు బుధవారం సాయంత్రం వరకు చేరుకోవటం జరిగింది. మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా వ్యాప్తంగ మేడ్చల్, మల్కాజ్‌గిరి, కుత్బుల్లాపూర్, కూకట్‌పల్లి, ఉప్పల్ నియోజకవర్గాలలో మొత్తం 2,439పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసి ఈవిఎంలు, వివిప్యాట్లు,కంట్రోల్ యూనిట్స్ ను పోలింగ్ ప్రిసైడింగ్ అధికారులు, సిబ్బంది వాహనాల్లో పోలీస్ బందోబస్తుతో పోలింగ్ కేంద్రాలకు తరలివెళ్లటం జరిగింది. జిల్లా వ్యాప్తంగ సుమారు 12వేల మందికి పైగా పోలింగ్ ఎన్నికల అధికారులు, సిబ్బంది, సుమారు 3వేల మందితో పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. పోలింగ్ నిర్వాహణ ఏర్పాట్ల కోసం సుమారు 820వాహాలను ఏర్పాటు చేసుకోవటం జరిగింది. 205సెక్టార్స్ వారీగ రూట్స్‌లో పోలింగ్ కేంద్రాలకు ఈవిఎంలను తరలించారు. అదే విధంగ పోలింగ్ కేంద్రాల వద్ద ఎన్నికలు ప్రశాంతంగ జరగటానికి భారీ పోలీసు బందోబస్తును కూడ ఏర్పాటు చేశారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో వందశాతం వెబ్‌కాస్టింగ్ చేయటానికి ఏర్పాట్లను జిల్లా అధికార యంత్రాంగం సిద్ధం చేసింది. జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ గౌతమ్ సూచనలతో వీటికి సంబంధించి ఎన్నికల రిటర్నింగ్ అధికారుల పర్యవేక్షణలో ఆయా నియోజకవర్గాల డిస్ట్రిబ్యూషన్ సెంటర్ల నుంచి వాటిని పోలింగ్ కేంద్రాలకు తరలించారు. ఎన్నికల అధికారులు,సిబ్బంది బుధవారం ఉదయం ఆయా కేంద్రాల్లో రిపోర్టింగ్ చేసి విధి నిర్వాహణలో చేరి ఎన్నికల పోలింగ్‌కు సంబంధించి సామాగ్రిని,ఈవిఎంలను వాటిని పోలింగ్ కేంద్రాలకు తీసుకవెళ్లటం జరిగింది.

# మల్లారెడ్డి చేసిన అభివృద్ధిని చూసి ఓర్వలేకనే దాడులు

**-కాంగ్రెస్ దౌర్జన్యాలను మానుకోవాలి: ధర్మారెడ్డి**
**-సుధీర్‌రెడ్డి అనుచరులపై ఫిర్యాదు**

**ఘట్‌కేసర్, నవంబర్ 29, ప్రభాతవార్త:** మంత్రి మల్లారెడ్డి మేడ్చల్ నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి పనులను చూసి కాంగ్రెస్ నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారని ఘట్‌కేసర్ రైతు సేవా సహకార సంఘం డైరక్టర్ చందుపట్ల ధర్మారెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ ప్రెస్‌క్లబ్‌లో ఆయన ఎదులాబాద్ వార్డుసభ్యులు ఎర్రోళ్ల శ్రీనివాస్, పూస నందకుమార్‌లతో కలిసి మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి అనుచరులతో తన కారుపై దాడి చేయించి అద్దాలు ధ్వంసం చేయించారని ఆరోపించారు. మంత్రి మల్లారెడ్డిని ప్రత్యేక్షంగా ఎదుర్కొనలేక సుధీర్‌రెడ్డి తన అనుచరులతో బీఆర్ఎస్ నేతలపై బెదిరింపులకు పాల్పడుతూ దాడులు చేయించారని పేర్కొన్నారు. కాంగ్రెస్ నాయకులు తమతో నేరుగా ఎదుర్కొనలేక రాత్రి పూట కారు అద్దాలు పగులగొట్టి పిరికిపందలుగా ప్రవర్తిస్తున్నారని పేర్కొన్నారు. సుధీర్‌రెడ్డి కుమారుడు జడ్పీచైర్మన్ శరత్ చంద్రారెడ్డి తన పదవికి రాజీనామా చేయాలని అధికారంలో ఉంటూ ప్రభుత్వాన్ని విమర్శించడం సరికాదన్నారు. మంత్రి మల్లారెడ్డి తన సొంత డబ్బులు వెచ్చించి గ్రామాల్లో దేవాలయాలు, సంఘాల భవనాలు, సిసి రోడ్లు నిర్మించడంతో ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని మంత్రి తన ఆసుపత్రిలో పేదలకు ఉచిత వైద్యం, కళాశాలలో మెరుగైన విద్య అందిస్తున్నారని ఆయన లాగా పని చేయకుండా తప్పుడు ఆరోపణలు చేయడం అర్థరహితమన్నారు.


ఘట్‌కేసర్ ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతున్న సొసైటీ డైరక్టర్ ధర్మారెడ్డి, వార్డుసభ్యులు శ్రీనివాస్, నందకుమార్

# శామీర్‌పేట ఉమ్మడి మండలంలో 81 పోలింగ్ కేంద్రాల ఏర్పాటు

**శామీర్‌పేట, నవంబరు 29, ప్రభాతవార్త**
శామీర్‌పేట ఉమ్మడి మండలంలో 81పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. 73వేల682మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఎన్నికలు ప్రశాంతంగ జరగటానికి అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు సిద్దం చేసింది. గురువారం ఉదయం 7గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు పోలింగ్ జరుగనుంది. శామీర్‌పేటలో మండలంలో 33పోలింగ్ కేంద్రాలు ఉండగ, వీటిలో 31వేల014మంది ఓటర్లు ఉండి ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. మూడుచింతలపల్లి మండలంలో 24పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయగ వీటిలో 20వేల238మంది ఓటర్లు ఉండి ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. తూంకుంట మున్సిపాల్టీ పరిధిలో 24పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయగ వీటిలో 22వేల430మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. అదే విధంగ శామీర్‌పేట ఉమ్మడి మండలంలో ట్రాన్స్‌జెండర్స్ మొత్తం 7మంది ఓటర్లుగ ఉండగ తమ ఓటు హక్కును వారు వినియోగించుకోనున్నారు. మండలాల్లో, మున్సిపాల్టీల్లో ఎన్నికలు ప్రశాంతంగ నిర్వహించటానికి పోలింగ్ కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. గ్రామాలలో, పోలింగ్ కేంద్రాల వద్ద 144సెక్షన్‌ను అమలు చేస్తున్నారు. బుధవారం సాయంత్రం ఆయా పోలింగ్ కేంద్రాలకు ఎన్నికల సామాగ్రితో ఎన్నికల అధికారులు, సిబ్బంది పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. గురువారం ఉదయం 7గంటల నుంచి పోలింగ్ ప్రారంభం కానుంది. మేడ్చల్ నియోజకవర్గం నుంచి 22మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. వీరిలో మాత్రం ఏనుగు సుదర్శన్‌రెడ్డి(బిజెపి), తోటకూర వజ్రేశ్‌యాదవ్ (కాంగ్రెస్), చామకూర మల్లారెడ్డి (బిఆర్ఎస్) అభ్యర్థులు ప్రధానంగ పోటీ పడుతున్నారు. వారితో పాటు పోటీలో ఉన్న వారిలో మల్లెపోగు విజయరాజు(బిఎస్‌పి), చింతల అంకాలమ్మ (భరోసా పార్టీ), జాకట శ్రీనివాస్(రాష్ట్ర సమన్యప్రజాపార్టీ), ఎంఎల్‌ఎదాసన్న (తెలంగాణ రాజ్యసమితి), బోయిని దుర్గప్రసాద్‌యాదవ్(శ్రమజీవిపార్టీ), మార్టిన్ ముడి (మార్కిస్ట్ కమ్యూనిస్టుపార్టీ ఆఫ్‌ఇండియా), డాక్టర్ మమ్మద్ ముస్లీ ఉద్దీన్ (దేశ్ జనహిత్‌పార్టీ), ఆర్.రాజ్‌కమల్‌మహారాజ్(ధర్మసమాజ్ పార్టీ), ఒరుగంటి వెంకటేశ్వర్లు (భారత చైతన్యయువజన పార్టీ), ఎస్.అనిల్‌కుమార్ (స్వతంత్ర), కంటె సాయన్న (స్వతంత్ర), కె.పెంటాచారి (స్వతంత్ర), గడ్డం శ్యామ్‌ప్రసాద్(స్వతంత్ర), నీతష్ చారి మాసోజి(స్వతంత్ర), మిట్ట నర్సయ్య గౌడ్(స్వతంత్ర), రామచర్ల శ్రీకాంత్ (స్వతంత్ర), సదానందం గడ్డం (స్వతంత్ర), షామైక్ సారిల్ల (స్వతంత్ర), హమీద్ ఉల్ హక్ చౌదరి(స్వతంత్ర) అభ్యర్థులు మేడ్చల్ నుంచి ఈ ఎన్నికల్లో పోటీ చేస్తున్నారు. ఇదీ ఇలా ఉండగ ఆయా రాజకీయ పార్టీల వారు తమ అభ్యర్థుల,స్వతంత్ర అభ్యర్థుల గెలుపు కోసం ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవటానికి సిద్దం చేశారు. కొన్ని రాజకీయ ప్రధాన పార్టీల నాయకులు మాత్రం ఓటర్లను మభ్యపెట్టటానికి, ప్రలోభాలకు గురిచేయటానికి బుధవారం నుంచి రాత్రి వరకు అనేక రకాలుగ ప్రయత్నాలు చేశారని డబ్బులు, మద్యం ఎరచూపారని గ్రామాల్లో, మండలాల్లో, మున్సిపాల్టీల్లోనూ ఆరోపణలు వినిపించాయి. ఏది ఏమైనా గురువారం ఉదయం నుంచి సాయంత్రం వరకు పోలింగ్ జరుగనుంది. పోలింగ్ కేంద్రాల కు వెళ్లి ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవటానికి సిద్దమ వుతున్నారు.


పోలింగ్ కేంద్రాలకు వాహనాల్లో ఎన్నికల సామాగ్రితో చేరుకుంటున్న పోలింగ్ అధికారులు,సిబ్బంది దృశ్యం

# బస్సుల కోసం పడిగాపులు

**బషీరాబాద్,నవంబర్ 29,ప్రభాతవార్త:**
ఎన్నికల వేళ గ్రామాలకు వెళ్తున్న ప్రజలు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.తాండూరు డిపో నుండి ఆయా గ్రామాలకు వెళ్ళాల్సి న ప్రయాణికులు గంటల తరబడి బస్ డిపోలో బస్సు ల కోసం వేచి ఉన్నారు.బస్సులు సమ యానికి రాకపోవటంతో ఆయా గ్రామాల స్టేజిల వద్ద ప్రయాణికులు నిరీక్షించారు.

**శాంతిబాయి :-** మేము పూణే నుండి వచ్చాము మాది కొడంగల్ గ్రామం, ఎన్నికల సందర్భంగా ఓటు వేయటానికి వస్తే తాండూరు నుండి వెళ్ళటానికి సమయానికి బస్సులు లేవని అన్నారు.

**లక్ష్మీబాయి :-** మాది కొడంగల్ పక్కన గ్రామం,మేము 30 మంది దాక ఉన్నాం.మేము కొంతమంది కొడంగల్ వెళ్ళాలి మరికొంత మంది కోస్గి వెళ్ళాలి.మహబూబ్‌నగర్ వైపు వెళ్ళాల్సి న బస్సులు లేకపోవటంతో తాండూరు డిపోలో చాలా సేపటి నుండి బస్సు కోసం ఎదురుచూస్తున్నాం.

**మహేష్ :-** ఎన్నికల సమయంలో ప్రభుత్వం ప్రయాణికులకు రవాణా సౌకర్యం కల్పించాలి.బస్సులు లేకపోవటంతో నాతోపాటు చాలా మంది ప్రయాణికులు చిన్నపిల్లలు ఇబ్బందులు పడుతున్నాం.తాండూరు డిపో అధికారులకు ఎవరిని అడిగిన సరైన సమాధానం చెప్పటం లేదు.

## జిల్లా ప్రజలు స్వచ్ఛందంగా ఓటు హక్కును వినియోగించుకోవాలి : కలెక్టర్ గౌతమ్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి నవంబరు 29, ప్రభాతవార్త**
మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా ప్రజలు స్వచ్ఛంధంగ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని మేడ్చల్ జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ గౌతమ్ సూచించారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ఓటు వేయటం మన బాధ్యత అని అన్నారు. ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. రాష్ట్ర శాసనసభకు జరుగుతున్న ఎన్నికల్లో ఓటర్లు నిర్భయంగ, నిష్పక్షపాతంగ,స్వేచ్ఛగ ఓటు వేసేందుకు జిల్లా ఎన్నికల అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసిందని కలెక్టర్ వివరించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో భాగంగ జిల్లా ప్రజలు స్వచ్ఛంధంగ ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. ఓటు హక్కు కల్గిన ప్రతి పౌరుడు స్వేచ్ఛగ ఓటు వేయాలని, దేశపౌరులుగ ఎన్నికల్లో ఓటు వేయాలని ఆయన సూచించారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటరు వివరాలు తెలుసుకోవటానికి ఓటరు ఫెసిలిటేషన్ కేంద్రాన్ని కూడ ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. 12రకాల గుర్తింపు కార్డులలో ఒరిజినల్ ఫోటో గుర్తింపు కార్డులలో ఏదైన ఒకటి, ఎపిక్ కార్డు కాకుండ గుర్తింపు కార్డు ఒకటి తీసుకవెల్లాలన్నారు. ఉదయం 7నుంచి సాయంత్రం 5గంటల వరకు పోలింగ్ కొనసాగుతుందని, సకాలంలో వెళ్లి తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ గౌతమ్ జిల్లా ప్రజలకు సూచించారు. ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండ ఓటు వేయాలని కలెక్టర్ సూచించారు. అవసరమైతే హెల్ప్‌లైన్ 1950నెంబరు ద్వారా వివరాలు తెలుసుకోవచ్చన్నారు.

## అక్రమంగా నిల్వ ఉంచిన మద్యం పట్టివేత

**-ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన వైనం**


.అక్రమంగ నిల్వ ఉంచిన మద్యంను దాడులు చేసి పట్టుకున్న ఎక్సైజ్ అధికారుల దృశ్యం

**శామీర్‌పేట, నవంబరు 29, ప్రభాతవార్త**
మూడుచింతలపల్లి మండలంలోని వివిధ గ్రామాల్లో నిల్వలు ఉంచినట్లు సమాచారం అందుకున్న ఎక్సైజ్ అధికారులు దాడులు నిర్వహించి మద్యంను పట్టుకుని సీజ్ చేసి కేసులు నమోదు చేసినట్లు మేడ్చల్ ఎక్సైజ్ అధికారులు తెలిపారు. ఈ విషయం ఆలస్యంగ బుధవారం వెలుగులోకి వచ్చింది. ఈ నెల 27వ తేదీన డిస్ట్రిక్ట్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి విజయ్ భాస్కర్‌గౌడ్ ఆదేశాల మేరకు మేడ్చల్ ఎక్సైజ్ ఇన్స్‌పెక్టరన ఆధ్వర్యంలో మూడుచింతలపల్లి మండలంలోని వివిధ గ్రామాల్లో దాడులు నిర్వహించి అక్రమంగ నిల్వ ఉంచిన అమ్మే వ్యక్తులు ఇద్దరి నుంచి 13లీటర్ల బీర్లు, 11లీటర్ల మద్యం స్వాధీనం చేసుకుని కేసులు నమోదు చేశారు. గుర్తు తెలియని వ్యక్తుల నుంచి 63.7లీటర్ల బీరు స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ సందర్భంగ మేడ్చల్ ఎక్సైజ్ ఇన్స్‌పెక్టర్ నవనీత మాట్లాడుతూ ఎవరైనా అక్రమంగ మద్యం నిల్వలు ఉంచినా, అమ్మినా చట్టపరమైన కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ దాడుల్లో ఎస్ఐలు రాఘవ, యూసుఫ్, సిబ్బంది షాబుద్దిన్, చంద్రయ్య, దినకరన్, మన్సూర్, శ్రీశైలం, శ్రీనుతదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల పోలింగ్‌కు సర్వంసిద్ధం



ఈవీఎంలతో పోలింగ్ స్టేషన్‌లకు చేరుకున్న ఎన్నికల సిబ్బంది

**ధారూర్ నవంబరు29,ప్రభాతవార్త :**
శాసన సభ ఎన్నికల సందర్భంగా పోలింగ్ స్టేషన్‌లలో అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.మండల పరిధిలోని 32 గ్రామ పంచాయతీలో ఉండగా,47 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు.సమస్య ఆత్మక గ్రామాలు నాగారం,కెరెల్లీ,ధారూర్ గ్రామాలుగా పోలీస్ అధికారులు గుర్తించారు.మండల పరిధిలో మొత్తం 34,751 ఉండగా అందులో మహిళలు 17538,పురుషులు 17213 ఓటర్లు ఉన్నారు.పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా అన్ని విధాలుగా అధికారులు ఏర్పాటు చేశారు.

## ఉచిత ఫిజియోథెరపి క్యాంపుకు స్పందన



మేడ్చల్‌లో నిర్వహించిన ఫిజియోథెరమి క్యాంపు

**మేడ్చల్, నవంబర్ 29, ప్రభాతవార్త ః**
మేడ్చల్‌లో ఉచిత ఫిజియోథెరపి వైద్య శిభిరానికి మంచి స్పందన లభిస్తున్నది. మార్వాడి యువమంచ్ ఆధ్వర్యంలో దివ్య సమగ్ర ఆరోగ్య కేంద్రం సహకారంతో మేడ్చల్ బస్‌డిపో ఎదురుగా 5 రోజుల పాటు నిర్వహించే ఈ శిభిరం ఈ నెల 27 నుంచి నిర్వహిస్తున్నారు. ప్రతి రోజు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు మధ్యాహ్నం 3 గంటల నుండి 6 గంటల వరకు చేపడుతున్న ఈ శిభిరంలో బుధవారం 60 మంది రోగులకు చికిత్స చేశారు. కాగా మందులు లేకుండా రోగాలకు చికిత్స అందిస్తున్నామని, ఏ టు జడ్ హెల్త్ అండ్ వెల్‌నెస్ ట్రీట్‌మెంట్ అందిస్తున్నామని నిర్వహకులు తెలిపారు. మరో రెండు రోజుల పాటు నిర్వహించే ఈ శిభిరంలో రక్తపోటు, వెన్నునొప్పి, చేతులు, కాళ్లలో తిమ్మిరి, షుగర్, సయాటిక నొప్పి, థైరాయిడ్, దీర్ఘకాలిక తలనొప్పి, పక్షవాతం, నిద్రలేమి, గ్యాస్ సమస్య, గర్భాశయ నొప్పి, స్థూలకాయానికి చికిత్స చేస్తామని జోధ్‌పూర్‌కు చెందిన ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ దామోదర్ చౌదరి తెలిపాడు. సమస్యలు ఉన్నవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఆరోగ్యాన్ని పెంపొందించుకోవాలని కోరాడు. ఈ కార్యక్రమంలో మార్వాడి యువమంచ్ మేడ్చల్ శాఖ ఉపాధ్యక్షుడు సందీప్ శర్మ, సోహన్‌లాల్ సిర్వి, క్యాంపు కోఆర్డీనేటర్ మనోహర్ సిర్వి ప్రకాష్ చౌదరి, ఉపాధ్యక్షుడు చిమ్నారం సిర్వి, కార్యదర్శి మోహన్‌లాల్ సిర్వి, సంయుక్త కార్యదర్శి సోహన్‌లాల్ సిర్వి, కోషాధికారి శేషారామ్ సిర్వి, కేలాష్ ప్రజాపతి, మనోహర్‌లాల్, రమేష్ కుమార్, బహదూర్ గుర్జార్ తదితరులు హాజరయ్యారు.

## ఎన్నికల నిర్వహణకు సంబంధించి సర్వం సిద్ధం



శంకర్‌పల్లి మండలంలో ఎన్నికల పోలింగ్ నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు

**శంకర్‌పల్లి, నవంబర్ 29 ప్రభాతవార్త:**
శంకర్‌పల్లి మండలంలో ఎన్నికల నిర్వహణకు సంబంధించి సర్వం సిద్ధమైంది. అధికారులు దాదాపు అన్ని ఏర్పాట్లు, ఓటర్లకు అవసరమైన సౌకర్యాలు, ఏర్పాట్లు పూర్తి చేశారు. శంకర్‌పల్లి మండలంలో 32,221 మంది పురుష, 32,120 మహిళా ఓటర్లు కలిపి మొత్తం 64,341 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద భారీ ఎత్తున భద్రత దళాలను నియమించారు. ఎన్నికల సిబ్బంది బుధవారం నుంచే తమకు కేటాయించిన పాఠశాల ఆవరణలో ఎన్నికల విధుల్లో పాల్గొన్నారు.

### సంక్షేమాభివృద్ధి పథకాలతోనే యాదయ్య గెలుపు

**షాబాద్, నవంబర్ 29, ప్రభాతవార్త :**
ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టి అమలు చేసిన సంక్షేమాభివృద్ధి పథకాలే బీఆర్‌ఎస్ అభ్యర్థి కాలె యాదయ్య గెలుపుకు దోహదపడుతాయని షాబాద్ జడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డి అన్నారు. బుధవారం షాబాద్‌లో మాట్లాడుతూ....అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ అనేక పథకాలు రూపొందించారన్నారు. కాంగ్రెస్, బీజేపీ నాయకుల మాయమాటలకు మోసపోకుండా ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి అధికారమిస్తే ప్రజల జీవితాల్లో అంధకారమే మిగులుతుందన్నారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంతో ఈ ప్రాంతం తాగునీరు, సాగునీరు అందుతాయన్నారు. మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ పథకాలు కూడా కేసీఆరే ప్రవేశపెట్టి విజయవంతంగా పూర్తి చేశారన్నారు.

### కాంగ్రెస్ ఆరు గ్యారంటీలే భీం భరత్‌ను గెలిపిస్తాయి

**షాబాద్, నవంబర్ 29, ప్రభాతవార్త :**
కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీలే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పామెన భీం భరత్ గెలుపుకు దోహదం చేస్తాయని షాబాద్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కావలి చంద్రశేఖర్, ముద్దెంగూడ ఎంపీటీసీ కుమ్మరి చెన్నయ్య, మహిళా మండల కాంగ్రెస్ అధ్యక్షురాలు అశ్వినీలు అన్నారు. బుధవారం వారు షాబాద్‌లో మాట్లాడుతూ.... కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన కాంగ్రెస్ ఆరు గ్యారంటిలతో అన్ని వర్గాలకు లబ్ది చేకూరుతుందన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు నెలకు రూ.2500, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, రూ.500లకే వంటగ్యాస్ అందజేస్తామన్నారు.ఇంటి నిర్మాణానికి రూ.5లక్షలు ఆర్థిక సహాయం, ఉద్యమకారులకు 250చ.గజాల ఇంటి స్థలాన్ని అందజేయనున్నట్లు తెలిపారు. యువవికాసం ద్వారా విద్యార్థులకు రూ.5లక్షల విద్యా భరోసా కార్డు ప్రతి మండల కేంద్రంలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్స్‌ను ఏర్పాటు చేస్తామన్నారు. స్వర్గీయ వైఎస్సార్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు దేశంలో ఏ రాష్ట్రంలో కూడా అమలు చేయని ఫీజు రియింబర్స్‌మెంట్, ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ ఆరోగ్యశ్రీ, 108, ఏకకాలంలో రుణ మాఫీ, ఉచిత విద్యుత్ వంటి ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేసినట్లు గుర్తు చేశారు.

# ఎన్నికల నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లు

- ఎన్నికల రిటర్నింగ్ అధికారి శ్రీనివాస్‌రావు
- పోలింగ్ కేంద్రాలకు చేరిన ఎన్నికల సామాగ్రి

**తాండూరు, నవంబరు 29, ప్రభాతవార్త :**
తాండూరులో అసెంబ్లీ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. నేడు జరగనున్న అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశారు. తాండూరు నియోజకవర్గంలో మొత్తం 23 రూట్లలో 269 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. బుధవారం తాండూరులోని సెంట్‌మార్క్స్ స్కూల్‌లో తాండూరు ఎన్నికల రిటర్నింగ్ అధికారి శ్రీనివాస్‌రావు ఆద్వర్యంలో ఎన్నికల సిబ్బందికి ఈవిఎం, వివిప్యాట్‌లతో పాటు ఎన్నికల సామాగ్రిని అందజేశారు. సాయంత్రం వరకు పోలీసు అధికారుల పర్యవేక్షణలో ఎన్నికల సామాగ్రితో ఎన్నికల సిబ్బంది వారికి కేటాయించిన ప్రత్యేక వాహనాలలో పోలింగ్ కేంద్రాలకు తరలివెళ్లారు. ఈ సందర్భంగా ఎన్నికల రిటర్నింగ్ అధికారి శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ.. తాండూరు అసెంబ్లీ పరిధిలో నిర్వహిస్తున్న ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. గురువారం ఉదయం 7గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు పోలింగ్ జరగనుందని చెప్పారు. 269 పోలింగ్ కేంద్రాలకు సంబంధించి 23మంది సెక్టోరల్ అధికారులు, 23మంది రూట్ ఆఫీసర్లు, 269మంది ప్రిసైడింగ్ ఆఫీసర్లు, అదనంగా 41మంది అధికారులతో పాటు 269మంది సహాయ ప్రిసైడింగ్ అధికారులు, అదనపు సహాయ అధికారులుగా మరో 39మందిని నియమించడం జరిగిందని వివరించారు. వారితో పాటు 54మంది సూక్ష్మ పరిశీలక బృదం, 173మంది వెబ్ కాస్టింగ్ సిబ్బంది, 18 ప్లయింగ్ స్క్వాడ్ బృందాలు, 10స్టాటిస్టిక్ బృందాలు, వీడియో సర్వేలైన్, వీడియో మీ వింగ్, అకౌంటింగ్ బృందాలను, 155మందితో పోలింగ్ పోలింగ్ నోడల్ అధికారుల బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని వెల్లడించారు. అదేవిధంగా పోలింగ్ కేంద్రంలో ఈవిఎంలు పనిచేయకపోతే ప్రత్యామ్నాయంగా ఈవిఎంలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.



ఎన్నికల సామాగ్రి తీసుకువెళ్లేందుకు వచ్చిన ఎన్నికల సిబ్బంది.

దీంతో పాటు సమస్యాత్మకమైన పోలింగ్ కేంద్రాలలో వెబ్‌కాస్టింగ్ ద్వార చిత్రీకరిస్తున్నట్లు పేర్కోన్నారు. ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించేందకు సిసి కెమెరాలతో గట్టి నిఘాను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఎన్నికలు ప్రశాతంగా జరిగేందకు ఓటర్లు సహాకరించాలని, ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.

**పకడ్బందీగా పోలీసు బందోబస్తు : జిల్లా అడిషనల్ ఎస్పీ మురళీధర్**
తాండూరు నియోజకవర్గంలో జరిగే అసెంబ్లీ ఎన్నికలకు పకడ్బందీగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా అడిషనల్ ఎస్పీ మురళీధర్ తెలిపారు. బుధవారం తాండూరులో ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని సందర్శించిన అడిషనల్ ఎస్పీ మీడియాతో మాట్లాడుతూ.. ప్రశాంత వాతావరణంలో పోలింగ్ నిర్వాహణకు అన్ని ఏర్పాట్లు చేయడం జరగిందని తెలిపారు. పోలింగ్ సందర్భంగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా అవసరమైన ఏర్పాట్లు చేయడం జరిగిందని వివరించారు. సుమారు 400మంది పోలీసు అధికారులు, సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఏఏస్పీ, డిఎస్పీలతో పాటు 23 రూట్లలో పోలీసు అధికారులు, మోబైల్ బృందాలను నియమించడం జరిగిందన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద 144సెక్షన్ అమలులో ఉంటుందని తెలిపారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు. ఎన్నికలు ప్రశాంతంగా ముగిసే వరకు పోలీసు అధికారులు, సిబ్బంది, ప్రత్యేక బలగాలు విదుల్లో ఉంటాయని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో తాండూరు డిఎస్పీ శేఖర్‌గౌడ్, రూరల్ సీఐ రాంబాబు తదితరులు ఉన్నారు.



పోలింగ్ కేంద్రాలకు తరలివెళ్తున్న ఎన్నికల సిబ్బంది

# ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్

**పరిగి నవంబరు29,ప్రభాతవార్త :**
పోలింగ్ ప్రక్రియను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ నారాయణ రెడ్డి పోలింగ్ అధికారులకు సూచించారు.బుధవారం పరిగి క్రికెట్ మినీ స్టేడియంలో ఏర్పాటు చేసిన ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...పోలింగ్ విధులను నిర్వహించే అధికారులందరూ సమిష్టిగా పనిచేసి పోలింగ్‌ను పకడ్బందీగా నిర్వహించాలన్నారు.పోలింగ్ సామాగ్రిని తీసుకెళ్లిన వెంటనే తమ పోలింగ్ కేంద్రాల్లో అన్ని సౌకర్యాలను సమకూర్చుకోవాలని తెలిపారు.ఏవైనా సమస్యలు ఉంటే నోడల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవాలన్నారు.పోలింగ్ రోజున సిబ్బంది ఉదయం ఐదు గంటలకు కేంద్రాల్లో ఉండాలని తెలిపారు.ఉదయం 5 : 30 గంటలకు మాక్ పోలింగ్ కచ్చితంగా నిర్వహించాలని మాక్ అనంతరం సిఆర్సి చేసి,వి ప్యాట్‌ల నుండి స్లిప్‌లను తొలగించి మాక్ పోలింగ్ సరిఫికెట్ ఇవ్వాలని తెలిపారు.ఉదయం ఏడు గంటలకు తప్పనిసరిగా పోలింగ్‌ను మొదలు పెట్టాలని ,పోలింగ్ క్రమంలో రెండు గంటలకు ఒకసారి చొప్పున కచ్చితమైన రిపోర్టును ఇవ్వాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.ఎటువంటి తప్పిదాలు జరగకుండా ఏమైనా సమస్యలు ఉంటే సెక్టోరల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవాలని సూచించారు.రిపోలింగ్‌కు ఆస్కారం లేకుండా సమన్వయంతో విధులు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు.పోలింగ్ ప్రక్రియలు ఏవైనా సందేహాలు ఉంటే




ఎన్నికల కమిషన్ ఇచ్చిన హ్యాండ్ బుక్‌ను చదువుకుంటూ పనిచేయాలన్నారు. ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న వివిధ శాఖలు కూడా అప్రమత్తంతో విధులు నిర్వర్తించాలని కలెక్టర్ తెలిపారు.పోలింగ్ సామాగ్రి పంపిణీ ప్రక్రియను సాధారణ ఎన్నికల పరిశీలకులు సుధాకర్ పరిశీలించారు.ఈ కార్యక్రమంలో పరిగి రిటర్నింగ్ అధికారి విజయ కుమారి,డివైఎస్ఓ హనుమంతు రావు,ఎస్సీ కార్పొరేషన్ ఇడి బాబు మోజెస్,తదితరులు పాల్గొన్నారు.

## సొసైటీ డైరక్టర్ కారు అద్దం ధ్వంసం..ఫిర్యాదు




ఎదులాబాద్‌లో ధ్వంస ం చేసిన కారును పరిశీలిస్తున్న పోలీసు

**ఘట్‌కేసర్, నవంబర్ 29, ప్రభాతవార్త:**
సహకార సంఘం డైరక్టర్ కారు అద్దాలు గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేసిన సంఘటన ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎదులాబాద్ గ్రామానికి చెందిన ఘట్‌కేసర్ సొసైటీ డైరక్టర్ చందుపట్ల ధర్మారెడ్డి మంగళవారం తన స్కోడా కారు (ఏపీ13ఎల్2345)ను ఇంటి ముందు నిలిపి ఉంచాడు. కాగా బుధవారం 6 గంటలకు చూడగా కారు ముందు, వెనుక అద్దాలు ధ ్వంసం చేసి ఉన్నాయి. మంగళవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు అద్దాలు ధ్వంసం చేశారని ధర్మారెడ్డి ఘట్‌కేసర్ పోలీసులకు ఫిర్యాదు చేయగా వారు చేరుకొని కారును పరిశీ లించి వివరాలు సేకరించారు. మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి అనుచరులు తన కారును ధ ్వంసం చేసినట్లు అనుమానంగా ఉందని వాళ్లకు తనకు ప్రాణభయం ఉందని ధర్మారెడ్డి పోలీసులకు తెలిపారు. ఈమేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నారు.

# అసెంబ్లీ ఎన్నికలకు సర్వం సిద్ధం

-ప్రతి ఒక్కరూ విధిగా ఓటు హక్కును ఉపయోగించుకోవాలి

**కొత్తూర్, నవంబర్ 29, ప్రభాతవార్త :**
నేడు జరిగే అసెంబ్లీ ఎన్నికలకు ఈవీఎం ప్యాడ్‌లతో పాటు అన్ని ఏర్పాట్లు ఎన్నికల సంఘం అధికారులు ఎలాంటి ఉద్రిక్త పరిస్థితులు నెలకొనకుండా, ఇబ్బందులు లేకుండా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి సిద్ధమయ్యేలా, ఎన్నికల సంఘం చర్యలు తీసుకుంది. కొత్తూర్ మండలంలో మొత్తం 27పోలింగ్ బూత్‌లు ఏర్పాటు చేయడం జరిగిందని ఎంపీడీవో శరత్‌చంద్రబాబు తెలిపారు. బూత్‌లు కొత్తూర్ మున్సిపాలిటి హై స్కూల్ 5ఎంఆర్‌సీ భవన్ 1, తిమ్మాపూర్ 1, తిమ్మాపూర్ స్టేషన్1, కుమ్మరిగూడ 1, తీగాపూర్ 1, మల్లాపూర్ 2, గూడూర్ 2,సిద్దాపూర్ 2, ఎస్‌బిపల్లి 2, కోడిచెర్ల 2, పెంజర్ల 2, వైఎం తాండ 1, ఇన్ముల్‌నర్వ 4 పోలింగ్ బూత్‌లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఓటు వేయడానికి తప ్పనిసరిగా ఫోటోతో కూడిన గుర్తింపు కార్డు తప్పనిసరిగా ఓటర్ స్లిప్ పోలింగ్ కేంద్రం, ఓటర్ల జాబితాలో క్రమ సంఖ్య ఈజీగా గుర్తించడానికి మాత్రమేనన్నారు. ఎన్నికల సంఘం సూచించిన 12 గుర్తింపు కార్డుల్లో ఓటరు ఫోటో గుర్తింపు కార్డు, ఆధార్‌కార్డు, ఉపాధి హామీ జాబ్ కార్డు, ఫోటోతో ఉన్న బ్యాంక్ లేదా పోస్ట్ ఆఫీస్ అకౌంట్ బుక్, డ్రైవింగ్ లైసెన్స్, పాన్ కార్డు, కార్మిక మంత్రిత్వ శాఖ జారీ చేసే ఆరోగ్య బీమా స్మార్ట్ కార్డు, ఎన్‌పీఆర్ కింద ఆర్‌జీఐ జారీ చేసిన స్మార్ట్ కార్డు, భారతీయ పాస్‌పోర్ట్, మీ ఫోటోతో ఉన్న పెన్షన్ డాక్యుమెంట్, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు జారీ చేసే ఫోటోతో కూడిన గుర్తింపు కార్డు, ఏ ఒక్కటైన మీ వెంట తప్పనిసరిగా తీసుకెళ్లాలన్నారు. ఒకవేళ ప్రత్యేక వైకల్యం కలిగిన దివ్యాంగులైతే కేంద్ర న్యాయ సాధికారిక మంత్రిత్వ శాఖ జారీ చేసే యూనిట్ డిజిటల్ గుర్తింపు కార్డు ఉంటే సరిపోతుందన్నారు.

**ఎన్నికలు సాఫీగా సాగాలి : ఇన్స్పెక్టర్ శంకర్‌రెడ్డి**
ఎన్నికలు సాఫీగా జరగడానికి కట్టుదిట్ ్టంగా అన్ని ఏర్పాట్లు చేశామని కొత్తూర్ ఇన్స్పెక్టర్ శంకర్‌రెడ్డి తెలిపారు. ఉన్నతాధికారుల సూచనల మేరకు ఎన్నికలు సాఫీగా జరగడానికి అన్ని విధాలుగా పోలీస్ భద్రత ఏర్పాటు చేశామన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

- హైద్రాబాద్,బీజాపూర్ జాతీయరహదారిపై ఘటన
-దుద్యాల్ మండలం పోలెపల్లి వాసిగా గుర్తింపు

**పూడూరు, నవంబర్ 29, ప్రభాతవార్త :** రోడ్డు ప్రమాదంలో ఓ మహిళ మృతి చెందిన సంఘటన వికారాబాద్ జిల్లా పూడూరు మండలం పరిధిలోని రాకంచెర్ల సమీపంలో హైద్రాబాద్..బీజాపూర్ జాతీయ రహదారిపై చోటుచేసుకుంది. స్థానికులు,చెన్‌గోముల్ ఎస్ఐ గిరి కథనం ప్రకారం కొడంగల్ అసెంబ్లీ నియోజకవర్గం, దుద్యాల్ మండలం పరిధిలోని పోలెపల్లి గ్రామానికి చెందిన వెంకటయ్య,పద్మమ్మ దంపతులు జీవనోపాధి నిమిత్తం హైద్రాబాద్ నగరంలో నివాసం ఉంటున్నారు. అసెంబ్లీ ఎన్నికల నిమిత్తం తమ ఓటును ఉపయోగించుకునేందుకు భార్య,భర్తలిద్దరు బుధవారం మధ్యాహ్నం హైద్రాబాద్‌నుండి స్వగ్రామం పోలెపల్లికి స్వంత బైక్‌పై హైద్రాబాద్..బీజాపూర్ జాతీయ రహదారిపైబయలుదేరారు.అయితే పూడూరు మండలం రాకంచెర్ల,దేవనోనిగూడ శివారులోకి రాగానే మన్నెగూడ వైపునుండి పరిగి వైపు బైకు ముందు వెళుతున్న గుర్తుతెలియని బస్సుతోపాటు,ఎదురుగా వస్తున్న మరోబైక్ వల్ల జరిగిన ప్రమాదంతో పద్మమ్మ సుమారు (45) తలకు తీవ్ర గాయాలై కొన ఊపిరితో కొట్టుమిట్టాడుతోంది.భర్త వెంకటయ్యకు స్వల్ప గాయాలు అయ్యాయి.స్థానికుల సహాయంతో చికిత్స నిమిత్తం ఆటోలో పరిగికి తరలించగా,మెరుగైన చికిత్స కోసం వైధ్యుల సిఫార్సుమేరకు హైద్రాబాద్‌కు తరళిస్తుండగా మార్గమధ్యలో పద్మమ్మ మృతి చెందింది.ఈ విషయం తెలుసుకున్న స్థానిక ఎస్ఐ సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరిస్తున్నారు.మృతురాలి బంధువుల నుండి పిర్యాదు అందలేదని,పిర్యాదు అందిన వెంటనే పూర్తి వివరాలు తెలియజేస్తామని వివరించారు.

# ఆమనగల్లు మండలంలో ఎన్నికల ఏర్పాట్లు పూర్తి

**ఆమనగల్లు, నవంబర్29, ప్రభాతవార్త:**
గురువారం జరగనున్న రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో భాగంగా కల్వకుర్తి అసెంబ్లీ నియోజకవర్గంలో ఓటింగ్ కేంద్రాలకు కావలసిన ఏర్పాట్లు పూర్తయ్యాయి. బుధవారం సాయంత్రం నుండి పోలింగ్ కేంద్రాల సిబ్బంది ఆయా కేంద్రాలకు సామాగ్రితో చేరుకున్నారు. కాగా ఆమనగల్లు మండలంలో మొత్తం 31184 మంది ఓటర్లు ఓటు వినియోగించుకునేందుకు మొత్తం 35 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఆమనగల్లు మండలంలో పోలింగ్ కేంద్రం సంఖ్య 171 నుండి 205 వరకు ఉన్నాయి. 171 మండల పరిషత్ పెద్దతండా, 172 కోనాపూర్, 173 విఠాయిపల్లి, 174 చింతలపల్లి, 175 మేడిగడ్డ, 176 మంగళపల్లి, 177, 178, 179, 180, 184, 185, 188, 189 ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ఆమనగల్లు, 181,182 ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ఆమనగల్లు, 183 భవిత భవనం మండల పరిషత్ ప్రాంగణం, 186 మండల ఎడ్యుకేషన్ రిసెర్చ్ ఆమనగల్లు, 187 ఎంపీపీ భవనం ఆమనగల్లు, 190, 191 మేడిగడ్డ తండా, 192 సింగంపల్లి , 193, 194 పోలెపల్లి, 195 చెన్నంపల్లి, 196, 197 జంగారెడ్డిపల్లి, 198, 199 ముర్తుజపల్లి, 200,201,202 ఆకుతోటపల్లి, 203 సీతారాంనగర్‌తండా, 204, 205 శెట్టిపల్లి గ్రామాలలో పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. కాగా మండల వ్యాప్తంగా మొత్తం 31184 ఓటర్లు ఉండగా అందులో మహిళలు 15534 మంది కాగా పురుషులు 15650 మంది ఓటర్లు ఉన్నారు.

**సిఖి పోలింగ్ కేంద్రం....**




ఆమనగల్లు మండల పరిషత్ కార్యాలయంలో సఖీ పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాట్లను పరిశీలిస్తున్న కమిషనర్ శ్యాంసుందర్

ఆమనగల్లు మండలంలో సఖీ పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. మండల పరిషత్ కార్యాలయంలో ఈ పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. మున్సిపాలిటీ కమీషనర్ శ్యాంసుందర్ పర్యవేక్షణలో ఆకట్టుకునేలా రూపొందించారు. బెలూన్‌లతో ముఖ ద్వారాన్ని అలంకరించడమే కాకుండా పోలింగ్ కేంద్రం లోపల చూడముచ్చటగా డెకరేషన్ చేశారు. సఖీ కేంద్రంలో పూర్తిగా సిబ్బందంతా మహిళా అధికారిణిలే ఎన్నికలను నిర్వహిస్తుండడం విశేషం.

### అయ్యప్ప మాల ధరించిన విద్యార్థిని బయట కూర్చోబెట్టిన యాజమాన్యం



విద్యార్థి అయ్యప్ప మాలధారణ వేసుకున్నాడని బయట కూర్చొబెట్టినందుకు నిరసన వ్యక్తం చేస్తున్న తల్లిదండ్రులు, బిజేపి నాయకులు

**కీసర,నవంబరు29,ప్రభాతవార్తః** మండల పరిధిలోని రాంపల్లిదాయర గ్రామంలోని జూబ్లీహిల్స్ పబ్లిక్ స్కూల్‌లో ఒక విద్యార్థి అయ్యప్ప మాలధారణ వేసుకున్నాడని పాఠశాల యాజమాన్యం స్కూల్‌లోకి రాకుండా బయట కూర్చొబెట్టిన సంఘటన బుదవారం చోటుచేసుకుంది.ఇది తెలుసుకున్న విద్యార్థి తల్లితండ్రులు,బిజెపి నాయకులు పాఠశాల గేటు ముందు నిరసన వ్యక్తం చేశారు.జూబ్లీ హిల్స్ పాఠశాల యాజయాన్యం తీరుకు నిరసన వ్యక్తం చేశారు.దీంతో పాఠశాల ముందు తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది.

## ఎన్నికల పోలింగ్ నిర్వహణకు అన్ని సిద్ధం

-కొడంగల్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి లింగ్యానాయక్



పోలింగ్ కేంద్రాలకు సామాగ్రితో తరలివెళ్తున్న ఎన్నికల సిబ్బంది

**కొడంగల్ నవంబర్ 29ప్రభాతవార్త :** అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ నిర్వహణకు సర్వం సిద్ధం చేసినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి లింగ్యానాయక్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు కొడంగల్ నియోజకవర్గంలో 275 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.అందులో 146 వెబ్ కాస్టింగ్ పోలింగ్ కేంద్రాలు ఉన్నట్లు తెలిపారు. మొత్తం ఓటర్లు 2,36,625 ఉండగా అందులో పురుషులు 1,17,303,మహిళా ఓటర్లు 1,19,310తో పాటు ఇతరులు 12 మంది ఉన్నట్లు తెలిపారు.సెక్టార్ అధికారులుగా 29 మంది,పీఓ,ఏపీఓలు 1300 మందితో పాటు ప్లయింగ్ స్కాడ్ 6 టీంలు,స్టాటికల్ సర్వేలైన్స్ 4 టీంలు,మైక్రో అబ్జర్వర్‌లు 90 మంది,సోలార్ కేంద్రాల బయట వెబ కాస్టింగ్ 76 ఏర్పాటు చేసినట్లు తెలిపారు.నియోజకవర్గంలో ఎన్నికల సిబ్బందిని తరలించేందుకు 36 బస్సులు,ఇతరాత్ర వాహనాల ద్వారా రవాణా సౌకర్యం కల్పించి జీపీఎస్ వ్యవస్థను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.కాగా స్దానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన కేంద్రంలో ఎన్నికల సిబ్బందికి రూట్‌ల వారిగా విధులు కేటాయించారు.అనంతరం ఎన్నికల పోలింగ్ కేంద్రాలకు సంభందించిన ఈవీఓంలు,వీవీప్యాడ్‌లతో పాటు సిబ్బందిని వారికి కేటాయించిన రూట్‌లలో వివిధ వాహనాలు,పోలీసుల భద్రత మద్య తరలించారు.

# నేటి పోలింగ్‌కు ఏర్పాట్లు పూర్తి

-కట్టుదిట్టమైన భద్రత
- వెల్లడించిన చేవెళ్ల ఎన్నికల రిటర్నింగ్ అధికారి సాయిరాం

**చేవెళ్ల, నవంబర్ 29 ప్రభాతవార్త:**
సాధారణ ఎన్నికలకు సంబంధించి చేవెళ్ల నియోజకవర్గంలో ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి సాయిరాం తెలిపారు. బుధవవారం నాడు చేవెళ్ల మండల కేంద్రంలో ఫరా ఇంజినీరింగ్ కళాశాలలో ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బందితో సమావేశం నిర్వహించారు. అనంతరం పోలింగ్ కేంద్రాల్లో తీసుకోవాల్సి న జాగ్రత్తలపై వివరించారు. నియోజకవర్గంలోని 298 పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన ఎన్నికల సామాగ్రిని సిబ్బందికి అందజేశారు. మొత్తం 3500 మంది సిబ్బంది ఎన్నికల విధుల్లో పాల్గొననున్నారు. గరువారం ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ జరుగనుంది. నియోజకవర్గంలోని చేవెళ్ల, షాబాద్, మొయినాబాద్, శంకర్‌పల్లి, నవాబ్‌పేట్ మండలాల్లో మొత్తం 2,62,005 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో పురుష ఓటర్లు 1,32,631, మహిళా ఓటర్లు 1,29,370 మంది, సర్వీస్ ఓటర్లు 74, ఇతరులు 4 ఓటర్లు ఉన్నారని రిటర్నింగ్ అధికారి వెల్లడించారు. 298 పోలింగ్ కేంద్రాల్లో 57 క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని అన్నారు. పోలింగ్ పూర్తయిన తర్వాత రాజేంద్రనగర్‌లోని సెంటర్ లార్డ్స్ ఇంజినీరింగ్ కళాశాలలో రిసీవింగ్ సెంటర్లు ఏర్పాటు చేశామని తెలిపారు. 2018లో జరిగిన పోలింగ్‌లో 78.69 శాతం పోలింగ్ నమోదయ్యిందని అన్నారు. చేవెళ్ల డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను సాధారణ ఎన్నికల పరిశీలకులు శిల్ప శర్మ సందర్శించారు.

**గట్టి బందోబస్తు ఏర్పాటు**
ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పోలీసులు బలగాలను సిద్ధం చేసినట్లు చేవెళ్ల ఏసిపి ప్రశాంత్‌రెడ్డి తెలిపారు. ఐదు మండలాల పరిధిలో ఒక డిసిపి, ఒక అదనపు డిసిపి, ముగ్గురు ఏసిపిలు, 9 మంది సిఐలు, 14 మంది ఎస్ఐలు, నలుగురు ఏఎస్ఐలు, 42 మంది హెడ్ కానిస్టేబుళ్లు, 193 మంది హోంగార్డులు, 24 మంది ఏఆర్ కానిస్టేబుళ్లు విధులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు. ఎన్నికల నియమావళికి విరుద్ధంగా ఎవరు వ్యవహరించి నా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిచారు. మద్యం, డబ్బు పంపిణీకి పాల్పడితే కేసులు నమోదు చేస్తామని అన్నారు. ఎన్నికల నియమావళిని ఉల్లంఘినట్లు ఫిర్యాదులు అందితే సందర్భించి కేసులు నమోదు చేస్తామని తెలిపారు.



చేవెళ్ల నియోజకవర్గంలో ఎన్నికల నిర్వహణకు పోలింగ్ సామాగ్రిని తీసుకుని పోలింగ్ స్టేషన్‌లకు చేరుకుంటున్న ఎన్నికల సిబ్బంది